సాక్షి అల్లూరి సీతారామరాజు జిల్లా

సోమవారం, 29, ఆగస్టు, 2022




కదిలొచ్చిన కేరళీయం

- ఉట్టిపడిన సంప్రదాయం
- కళ్లకు కట్టిన మోహిని అట్టం
- అంబరాన్ని తాకిన ఓనం సంబరం

సెంటర్‌స్ప్రెడ్‌లో..

ఏటా ఓ కాన్సెప్ట్

- వినూత్నంగా, సందేశాత్మకంగా గణపయ్య
- తాటిచెట్లపాలెంలో యువసేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చవితి వేడుకలు





ఉత్సాహంగా క్రీడా పోటీలు

పాడేరులోని తలారిసింగి ఆశ్రమ పాఠశాల మైదానంలో ఆదివారం నిర్వహించిన క్రీడా పోటీలు ఉత్సాహంగా జరిగాయి. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని పోటీలు నిర్వహించారు.

8లో

న్యూస్‌రీల్

మాచ్‌ఖండ్‌ను సందర్శించిన సివిల్ సీఈ



అధికారులు, సిబ్బందితో మాట్లాడుతున్న సివిల్ సీఈ కుమార్

ముంచంగిపుట్టు: ఆంధ్ర–ఒడిశా రాష్ట్రాల సంయుక్త నిర్వహణలో ఉన్న మాచ్‌ఖండ్ జలవిద్యుత్ కేంద్రాన్ని ఏపీజెన్‌కోలోని విద్యుత్ సౌధ సివిల్ సీఈ సి.డి.వి. ఎల్. కుమార్ ఆదివారం సందర్శించారు. విద్యుత్ కేంద్రం అధికారులు,సిబ్బందితో మాట్లాడి జనరేటర్ల పరిస్థితిపై ఆరా తీశారు. ఆధునికీకరణలో భాగంగా ప్రాజెక్టు ప్రాముఖ్యతను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డుడుమ జలాశయం, టీడీ డ్యాం, జోలాపుట్టు జలాశయాన్ని పరిశీలించి, నీటి నిల్వల గురించి తెలుసుకున్నారు. ప్రాజెక్టు అధికారులు, జలాశయాల సిబ్బందికి పలు సూచనలు చేశారు.మాచ్‌ఖండ్ జల విద్యుత్ కేంద్రంలో మొట్టమొదటిసారిగా సీఈ పర్యటించడంతో ప్రాజెక్టు ఉద్యోగులు, సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో విద్యుత్‌సౌధ సివిల్ ఎస్ఈ శేఖర్, సీలేరు సివిల్ ఎస్ఈ ప్రశాంత్‌కుమార్, ప్రాజెక్టు సివిల్ ఏడీఈ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి

- రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ కుంభా రవిబాబు



విద్యార్థులతో మాట్లాడుతున్న రవిబాబు

అరకులోయ రూరల్: విద్యార్థుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ కుంభా రవిబాబు తెలిపారు. అరకులోయ పర్యటనలో భాగంగా ఆదివారం ఆయన ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించారు. సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించి, వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం విద్యార్థుల పాలిట శాపంగా మారిందన్నారు. ఎటువంటి సౌకర్యాలు కల్పించకుండా కళాశాలను ఏర్పాటు చేసి వదిలేశారని చెప్పారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత ఉన్నతాధికారులతో మాట్లాడుతానని తెలిపారు. అరకులోయ మహిళ డిగ్రీ కళాశాలకు అన్ని సౌకర్యాలతో భవనాలు నిర్మిస్తున్నట్టు చెప్పారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రానికి రవిబాబుకు విద్యార్థులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీసీ సీనియర్ నాయకుడు సమర్డి భాస్కర్‌రావు, మాజీ సర్పంచ్‌లు చిన్నరావు, ప్రకాష్,నాయకుడు విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


పర్యాటకం జోరు

- రెండు వారాల నుంచి పెరుగుతున్న సందర్శకులు
- సందడిగా జిల్లాలో పర్యాటక ప్రాంతాలు





అరకులోయ మ్యూజియం వద్ద బోటు షికారు, (ఇన్‌సెట్) అరకులోయలో గిరిజన మ్యూజియాన్ని సందర్శిస్తున్న పర్యాటకులు



జలతరంగిణి వద్ద పర్యాటకులు

సాక్షి,పాడేరు: జిల్లాలోని అరకులోయ, పాడేరు, రంపచోడవరం నియోజకవర్గాల పరిధిలోని ప్రముఖ పర్యాటక కేంద్రాలకు రెండు వారాల నుంచి సందర్శకుల తాకిడి పెరుగుతోంది. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని పలు ప్రాంతాల నుంచి జిల్లాకు పెద్ద సంఖ్యలో వస్తున్నారు. ఇక్కడి పర్యాటక ప్రాంతాలతో పాటు ఒడిశాలోని మాచ్‌ఖండ్ పవర్ ప్రాజెక్టును కూడా సందర్శిస్తున్నారు. దీంతో టూరిజం శాఖకు చెందిన అరకులోయ, అనంతగిరి, లంబసింగి రిసార్టులు, రెస్టారెంట్లు కిటకిటలాడుతున్నాయి. ప్రైవేటు రిసార్టులు, రెస్టారెంట్లు, కాటేజీలకు కూడా పర్యాటకులు తరలివస్తుండడంతో ప్రైవేటు వ్యాపారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. చిరు వ్యాపారులకు, ప్రైవేట్ సర్వీస్ వాహనాల యజమానులకు మంచి ఆదాయం సమకూరుతోంది.

పర్యాటకుల జోష్

మారేడుమిల్లి: మండలంలో పలు జలపాతాలు కనువిందు చేస్తున్నాయి. మారేడుమిల్లి నుంచి వై.రామవరం మండలం గుర్తేడుకు వెళ్లే మార్గంలోని దుంపవలస, బొడ్డగండి జలపాతాలు పర్యాటకులను ఎంతోగానో ఆకట్టుకుంటున్నాయి. వీటిని సందర్శించడానికి ఆదివారం పర్యాటకులు భారీగా

మిగతా 2వ పేజీలో ▶

గణేష్ ఉత్సవాల టారిఫ్‌లో ఎలాంటి మార్పులు లేవు

- 2014లో అమల్లోకి వచ్చిన టారిఫ్‌లే కొనసాగుతున్నాయి
- ఏపీఈపీడీసీఎల్ సీఎండీ సంతోషరావు వెల్లడి

2లో

నిబంధనలకు విరుద్ధంగా పరిహారానికి సిఫారసు

- చక్రం తిప్పిన ఓ అధికారి
- సర్వసభ్య సమావేశంలో బయటపడిన బాగోతం

3లో

కుమ్మేసిన వర్షం

- ఉధృతంగా ప్రవహిస్తున్న గెడ్డలు



అరకులోయ పట్టణంలో కురుస్తున్న వర్షం

సాక్షి,పాడేరు : జిల్లాలోని అనంతగిరి, అరకులోయ, డుంబ్రిగుడ, హుకుంపేట మండలాల్లో ఆదివారం మధ్యాహ్నం కుండపోతగా వర్షం కురిసింది. ఉదయం పొగమంచు దట్టంగా కురవగా మధ్యాహ్నం వరకు ఎండ తీవ్రత నెలకొంది. మధ్యాహ్నం 1గంట నుంచి ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. అనంతరం సుమారు 2గంటల పాటు భారీ వర్షం కురవడంతో అరకులోయ, డుంబ్రిగుడ, హుకుంపేట ప్రాంతాల్లో ప్రజలు అవస్థలకు గురయ్యారు. అనంతగిరి, అరకులోయ, డుంబ్రిగుడ మండలాల్లోని పర్యాటక ప్రాంతాల సందర్శనకు వచ్చిన వారు ఇబ్బందులకు గురయ్యారు. హుకుంపేటలోని రాళ్లగెడ్డ, పెదగరువు గెడ్డ, డుంబ్రిగుడ మండలంలోని కించుమండ, చాపరాయి గెడ్డ, కురిడి గెడ్డ, అరకులోయ మండలంలోని చొంపి గెడ్డ, అనంతగిరి మండలంలోని గోస్తనీ నదుల్లో వరద నీరు ఉధృతంగా ప్రవహించింది.

వెనుదిరిగిన వైద్య సిబ్బంది

ముంచంగిపుట్టు: మండలంలోని లక్ష్మీపురం పంచాయతీ దొరగూడలో ఏడుగురికి ఆంత్రాక్స్ లక్షణాలు కనిపించడంతో పరిశీలించేందుకు బయలుదేరిన రాష్ట్ర వైద్య బృందం వర్షం కారణంగా తీవ్ర ఇబ్బందులకు గురైంది. గ్రామానికి వెళ్లకుండానే

మిగతా 2వ పేజీలో ▶

అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి చర్యలు

- కలెక్టర్ సుమిత్ కుమార్

సాక్షి,పాడేరు: జిల్లాలో పాడేరు, రంపచోడవరం డివిజన్ల పరిధిలోని 15 మండలాల్లో ఖాళీగా ఉన్న 35 అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, మినీ అంగన్‌వాడీ కార్యకర్తల పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటున్నట్టు కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన మహిళా అభ్యర్థులు ఈ నెల 29 నుంచి సెప్టెంబర్ 12వ తేదీ సాయంత్రంలోపు సీడీపీవోలకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తలు, మినీ కార్యకర్తల పోస్టులకు టెన్త్ ఉత్తీర్ణులైన, 21నుంచి 35ఏళ్ల మధ్య వయస్సు కలిగి వివాహితులైన ఎస్టీ మహిళలు అర్హులని తెలిపారు. 21ఏళ్లు నిండిన అభ్యర్థులు లేనిపక్షంలో 18ఏళ్లు పూర్తయిన వారి దరఖాస్తులు పరిశీలిస్తామని పేర్కొన్నారు. ఎంపిక ప్రక్రియలో టెన్త్ ఉత్తీర్ణతకు 50, ప్రీ స్కూల్ ట్రైనింగ్, ఇంటర్, డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన వారికి 5 మార్కులు, వితంతువులకు 5 మార్కులు, మైనర్ పిల్లలు కలిగిన వితంతువులకు 5 మార్కులు, పూర్తి అనాథగా, క్రెచ్, హోమ్, ప్రభుత్వ సంస్థలలో జీవిస్తూ, సత్ప్రవర్తన సర్టిఫికెట్ కలిగిన దివ్యాంగులకు 5 మార్కులు, మౌఖిక పరీక్షకు 20 మార్కులు కేటాయించినట్టు తెలిపారు. పారదర్శకంగా ఎంపిక జరుగుతుందని, ఎటువంటి అపోహలకు తావులేదని, మధ్యవర్తులు, దళారులను నమ్మి మోసపోవద్దని కలెక్టర్ సూచించారు.

ఖాళీల వివరాలు

అనంతగిరి మండలంలో మినీ అంగన్‌వాడీ కార్యకర్త పోస్టు–01, అరకులోయలో అంగన్‌వాడీ కార్యకర్త–01, ఆయాలు–03, మినీ కార్యకర్త–01, డుంబ్రిగుడలో ఆయాలు–03, పెదబయలులో ఆయాలు–02, ముంచంగిపుట్టులో అంగన్‌వాడీ కార్యకర్తల పోస్టులు–02, మినీ కార్యకర్తలు–03, హుకుంపేటలో అంగన్‌వాడీ కార్యకర్తలు–02, ఆయాలు–02, మినీ కార్యకర్త–01, పాడేరులో ఆయా–01, జి.మాడుగులలో ఆయా– 01, మినీ కార్యకర్త పోస్టులు–02, కొయ్యూరులో మినీ కార్యకర్త–01, జీకే వీధిలో మినీ కార్యకర్త–01, అడ్డతీగలలో ఆయా పోస్టులు–02, వీఆర్ పురంలో ఆయా–01, కూనవరంలో కార్యకర్త–01, ఆయా–01, మారేడుమిల్లిలో కార్యకర్త–01, మినీ అంగన్‌వాడీ కార్యకర్త–01, రంపచోడరంలో ఆయా–01 పోస్టు ఖాళీగా ఉన్నట్టు కలెక్టర్ తెలిపారు.

క్లుప్తంగా...

గణేష్ ఉత్సవాల టారిఫ్‌లో ఎలాంటి మార్పులు లేవు

- 2014లో అమల్లోకి వచ్చిన టారిఫ్‌లే కొనసాగుతున్నాయి
- ఏపీఈపీడీసీఎల్ సీఎండీ సంతోషరావు వెల్లడి



కె.సంతోషరావు

సాక్షి, విశాఖపట్నం : వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసే వినాయక మండపాలకు తాత్కాలిక విద్యుత్ టారిఫ్‌ను పెంచలేదని ఏపీఈపీడీసీఎల్ సీఎండీ కె.సంతోషరావు స్పష్టం చేశారు. టారిఫ్ పెంచుతున్నట్లు వస్తున్న వదంతులను ఆయన ఖండించారు. దీనికి సంబంధించి 2014 నుంచి అదే టారిఫ్ ఇప్పటికీ కొనసాగుతోందని స్పష్టం చేశారు. వినాయక చవితి సందర్భంగా గణపతి విగ్రహాలను ఏర్పాటు చేసే కమిటీలు/భక్తులు విద్యుత్ శాఖ నిబంధనల మేరకు తాత్కాలిక కనెక్షన్ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వినాయక మండపాలకు 2014 నుంచి అమలులో ఉన్న టారిఫ్ ప్రకారం 1000 వాట్స్‌కు రూ.2,400లు, 1,500 వాట్స్‌కు రూ.3,150లు, 2000 వాట్స్‌కు రూ.3,900లు, 2500 వాట్స్‌కు రూ.4,650లు, 3000 వాట్స్‌కు రూ.5,400లు, 3,500 వాట్స్‌కు రూ.6,150లు, 4000 వాట్స్‌కు రూ.6,900లు, 5000 వాట్స్ కు రూ.8,400లు చెల్లించి తాత్కాలిక విద్యుత్ కనెక్షన్లు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ శాఖ నిబంధనల మేరకు ఈ కనెక్షన్ల ద్వారా పది రోజుల పాటు విద్యుత్ వినియోగించుకోవచ్చని తెలిపారు. వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, కార్యక్రమ నిర్వాహకులు పైన పేర్కొన్న విధంగా విద్యుత్ ఛార్జీలు చెల్లించి సంస్థకు సహకరించాలని సీఎండీ కోరారు.

కృష్ణమోహన్‌కు రిజిస్ట్రార్ ఆఫ్ ది ఇయర్ అవార్డు



అవార్డును స్వీకరిస్తున్న కృష్ణమోహన్

ఏయూక్యాంపస్: ఆంధ్రవిశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్‌కు ప్రతిష్టాత్మకమైన రిజిస్ట్రార్ ఆఫ్ ది ఇయర్ 2022 అవార్డు లభించింది. న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో యూనివర్సల్ మెంటర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు సందీప్ గులాటి నుంచి అవార్డును స్వీకరించారు. నూతన విద్యా విధానం 2020ని అమలు చేయడం, ఉన్నత విద్యాసంస్థల్లో తీసుకున్న చర్యలు తదితర అంశాలపై చేసిన కృషికి గుర్తింపుగా ఈ అవార్డును అందించారు.

పావురాల కొండపై సీడ్‌బాల్స్

భీమునిపట్నం: ఇక్కడి మిషన్ గ్రీన్ భీమిలి సభ్యులు ఆదివారం పావురాల కొండపై సీడ్ బాల్స్ ద్వారా విత్తనాలు జల్లే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటివరకు ఈ చుట్టుపక్కల కొండలపై 25వేల సీడ్ బాల్స్ ద్వారా మూడులక్షలవరకు వివిధ రకాలైన మొక్కలకు సంబంధించిన విత్తనాలను జల్లామని తెలిపారు. భీమిలి ప్రాంతంలో కొన్నేళ్లుగా వర్షాలు సరిగ్గాపడడం లేదని వాతావరణంలో మార్పులే ఇందుకు కారణమని అన్నారు. దీన్ని నివారించి వర్షాలు సమృద్ధిగా పడడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు.

డ్రాగన్ పండు..లాభాలు మెండు

- విశాఖపట్నం జిల్లాలో సాగుకు ప్రోత్సాహం
- పంట విస్తరణ పథకం కింద ప్రాధాన్యత
- రైతులకు ఉద్యానశాఖ అవగాహన

సాక్షి, విశాఖపట్నం : డ్రాగన్ ఫ్రూట్! ఇది ఖరీదైన పండుగా పేరుంది. ఇన్నాళ్లు విదేశాల్లోనూ, దేశంలోని కొద్ది ప్రాంతాల్లోనూ పండే అరుదైన పండు ఇది. ఎన్నో పోషక విలువలుండే ఈ డ్రాగన్ ఫ్రూట్ సాగును విస్తరించేందుకు ప్రభుత్వం ప్రోత్సాహాన్ని అందిస్తోంది. లాభాలు పండించే ఈ పంట సాగుపై రైతులకు ఉద్యాన శాఖ ద్వారా అవగాహన కల్పించనుంది. ఇలా ఇప్పటిదాకా అంతంతమాత్రంగా ఉన్న ఈ పంటను ఇప్పుడు కొత్తగా ఏర్పడిన విశాఖ జిల్లాలోనూ విస్తృతం చేసే దిశగా అడుగులు పడుతున్నాయి. సాగులో తక్కువ నిర్వహణ వ్యయం, నీటి లభ్యత అంతగా లేని నేలల్లోనూ పంటకు వీలుండడం, మార్కెట్లో డిమాండ్ ఉండడం, మంచి ధర పలకడం డ్రాగన్ ఫ్రూట్ సాగుకు కలిసొచ్చే అంశాలు. విశాఖ జిల్లాలోని భీమిలి, ఆనందపురం, పద్మనాభం, పెందుర్తి మండలాల్లో డ్రాగన్ ఫ్రూట్ సాగుకు అనువైన నేలలున్నాయి. ఇప్పటికే ఆనందపురం మండలం కుసులువాడలో రైతులు ప్రయోగాత్మకంగా డ్రాగన్ ఫ్రూట్‌ను సాగు మొదలుపెట్టారు. అక్కడ విజయవంతం కావడంతో భీమిలి మండలం సంగివలస రైతులు కూడా ఆకర్షితులవుతున్నారు. త్వరలో అక్కడ కొంతమంది రైతులు కూడా ఈ పంట వేయడానికి ముందుకొచ్చారు. వీరితో పాటు జిల్లాలో ఆసక్తి ఉన్న రైతులను డ్రాగన్ ఫ్రూట్ సాగును ప్రోత్సహించడానికి ఉద్యాన శాఖ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ప్రత్యామ్నాయ పంట విస్తరణ పథకం కింద ఈ ఏడాది కనీసం ఐదు ఎకరాల్లో డ్రాగన్ ఫ్రూట్‌ను సాగు చేయాలని నిర్ణయించారు. ఇలా ఏటా ఈ విస్తీర్ణాన్ని పెంచుకుంటూ వెళ్తారు. ఎవరైనా ఈ పంట సాగుకు ముందుకు వస్తే పరిమితి లేకుండా మొక్కలను అందజేయనున్నారు. ఇలా హెక్టారుకు రూ.30 వేల వరకు ప్రభుత్వం మొక్కలపై సబ్సిడీ ఇస్తుంది.





డ్రాగన్ ఫ్రూట్ పంటను పరిశీలిస్తున్న ఉద్యానశాఖ అధికారులు (ఇన్‌సెట్) డ్రాగన్ ఫ్రూట్ పంట

డ్రాగన్ ఫ్రూట్‌లో పోషకాలివీ..

ప్రొటీన్‌లు	1.2 గ్రాములు
ఫ్యాట్	0
కార్బొహైడ్రేట్లు	13 గ్రాములు
విటమిన్ సీ	3 గ్రాములు
ఐరన్	4 శాతం
మెగ్నీషియం	10 శాతం

లాభాల పంట..

డ్రాగన్ సాగుతో లాభాలను పండిస్తుందని ఉద్యానశాఖ అధికారులు చెబుతున్నారు. తొలి ఏడాది పంటకు అవసరమైన సిమెంట్ పోల్స్, రింగులు, టైర్లు, ఇతరత్రా వెరసి ఎకరానికి రూ.5–6 లక్షల వరకు పెట్టుబడి అవసరమవుతుంది. డ్రాగన్ ఫ్రూట్ మొక్క ఒకసారి వేస్తే 20 ఏళ్ల పాటు ఫలాలిస్తుంది. ఏడాది తర్వాత కాపు అందుబాటులోకి వచ్చి రెండో సంవత్సరం నుంచి మంచి దిగుబడి వస్తుంది. రైతు నుంచి కిలో రూ.160–180 వరకు వర్తకులు కొనుగోలు చేస్తున్నారు. మార్కెట్లు/ మాల్స్‌లో కిలో రూ.300–350 వరకు పలుకుతోంది. ఇలా ఏడాదికి రైతుకు ఎకరానికి రూ.2–3 లక్షల వరకు రాబడి వస్తుంది. విశాఖ నగరం చేరువలో ఉండడం వల్ల ఈ ప్రాంతంలో పండించిన డ్రాగన్ ఫ్రూట్‌కు మంచి ధర లభిస్తుందని, ఇది రైతుకు ఎంతో లాభదాయకమవుతుందని భీమిలి ఉద్యానశాఖ అధికారి పి.స్వాతి 'సాక్షి'కి చెప్పారు.

రైతులకు అవగాహన..

డ్రాగన్ ఫ్రూట్ సాగు విధానంతో పాటు ఒనగూరే లాభాలు, ప్రభుత్వ ప్రోత్సాహాలపై ఉద్యానశాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించనున్నారు. రైతు భరోసా కేంద్రాల్లో ఆసక్తి ఉన్న రైతులను గుర్తిస్తారు. ఏరియా ఎక్స్‌పాన్షన్ స్కీమ్ కింద జిల్లాలో ఏటా డ్రాగన్ ఫ్రూట్ సాగు పెరిగేలా చూస్తామని, ముందుకొచ్చే రైతులను ప్రోత్సహిస్తామని జిల్లా ఉద్యానశాఖ అధికారి మన్మథరావు 'సాక్షి'తో చెప్పారు.

నేడు ఏయూలో భాషా దినోత్సవం

ఏయూ క్యాంపస్: ఆంధ్ర విశ్వవిద్యాలయం తెలుగు విభాగంలో సోమవారం ఉదయం 9 గంటలకు గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని భాషా దినోత్సవాన్ని నిర్వహించనున్నట్టు తెలుగు శాఖాధిపతి ఆచార్య జర్రా అప్పారావు తెలిపారు. తెలుగు విభాగం సమావేశ మందిరంలో నిర్వహించే ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా గిడుగు రామ్మూర్తి పంతులు మునిమనుమడు గిడుగు నాగేశ్వరరావు, విశిష్ట అతిథులుగా గురజాడ అప్పారావు మనువడు గురజాడ ప్రసాదరావు, గురజాడ ఇందిర, ఇగ్నో ప్రాంతీయ సంచాలకుడు డాక్టర్ జి.ధర్మారావు, ప్రత్యేక అతిథిగా 2022 సంవత్సరానికి గిడుగు రామ్మూర్తి పురస్కార గ్రహీత వెలమల సిమ్మన్న తదితరులు పాల్గొంటారని పేర్కొన్నారు.

రేపు గ్రంథావిష్కరణ

సీతంపేట (విశాఖ ఉత్తర): ప్రముఖ రచయిత దామెర వెంకట సూర్యారావు రచించిన 'మహాభారత నామకోశము' గ్రంథావిష్కరణ సభ మంగళవారం ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో జరుగుతుంది. రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు ముఖ్య అతిథిగా గ్రంథావిష్కరణ చేయనున్నారు. ప్రముఖ వ్యాఖ్యాత రాంభట్ల నృశింహశర్మ గ్రంథ సమీక్ష చేస్తారు.

పర్యాటకం జోరు

▶ 1వ పేజీ తరువాయి

తరలివచ్చారు. జలతరంగిణి, అమృతధార, పాములేరు, జంగిల్ స్టార్, వనవిహారి, మన్యం వ్యూపాయింట్స్ ప్రదేశాలలో పర్యాటకులు సందడి చేశారు.

చాపరాయి వద్ద..



చాపరాయి వద్ద పర్యాటకులు

డుంబ్రిగుడ: ప్రముఖ పర్యాటక కేంద్రమైన చాపరాయి జలపాతాన్ని ఆదివారం పెద్ద సంఖ్యలో పర్యాటకులు సందర్శించారు. కుటుంబ సమేతంగా వచ్చి వనభోజనాలు చేసి, సంతోషంగా గడిపారు. పెద్ద సంఖ్యలో పర్యాటకులు రావడంతో ఇక్కడి వ్యాపారులకు మంచి ఆదాయం లభించింది.

కొత్తపల్లి జలపాతం వద్ద..

జి.మాడుగుల: కొత్తపల్లి జలపాతం వద్ద ఆదివారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పర్యాటకులు సందడి చేశారు. ఇక్కడ పెద్దపెద్ద బండరాళ్ల పైనుంచి ప్రవహించే నీటి ప్రవాహంలో చిన్నాపెద్దా అనే తేడా లేకుండా అన్ని వయస్సుల వారు కేరింతలతో గంటల తరబడి జలకాలాడారు.



జలకాలాటలు..

జలపాత వ్యూపాయింట్ వద్ద పర్యాటకులు సెల్ఫీలు, ఫొటోలు దిగారు. పర్యాటకులు వెంటతెచ్చుకున్న ఫలహారాలు తిన్నారు. రోజంతా సందర్శకులు ఉల్లాసంగా...ఉత్సాహంగా..గడిపారు.

గాలికొండ వ్యూ పాయింట్ ..

అరకులోయ రూరల్: అరకులోయ – అనంతగిరి ప్రధాన ఘాట్ రోడ్డులోని ప్రముఖ పర్యాటక కేంద్రం గాలికొండ వ్యూ పాయింట్‌లో పర్యాటకులు సందడి చేశారు. భారీగా తరలివచ్చి చల్లని వాతావరణం,పచ్చని ప్రకృతి ఒడిలో జాలీగా గడిపి, ఫొటోలు తీసుకున్నారు.



గాలి కొండ వ్యూ పాయింట్ వద్ద ప్రకృతిని ఆస్వాదిస్తూ...


కుమ్మేసిన వర్షం

▶ 1వ పేజీ తరువాయి



సంగంవలస నుంచి వర్షంలో వెనుదిరుగుతున్న ప్రత్యేక వైద్యం బృందం సభ్యులు

వెనుదిరిగింది. విజయవాడకు చెందిన వైద్య ఆరోగ్య శాఖ జేడీ(సీడీపీ) డాక్టర్ మోహన్ కృష్ణ, వెటర్నరీ కన్సల్టెంట్ (ఎస్ఎస్‌యూ,సీడీఎస్‌పీ) రమ్యలతో పాటు లబ్బూరు వైద్యాధికారి ప్రతాప్,వైద్య సిబ్బంది వాహనాల్లో లక్ష్మీపురం పంచాయతీ సంగంవలస గ్రామానికి మధ్యాహ్నం చేరుకున్నారు.ఆ సమయంలో భారీ వర్షం కురిసింది.దొరగూడ గ్రామానికి వెళ్లే మార్గంలో గెడ్డలు ఉధృతంగా ప్రవహించడంతో వాటిని దాటలేక వైద్య బృందం వెనుదిరిగింది. సోమవారం దొరగూడకు ఈ ప్రత్యేక వైద్య బృందం వెళ్లనుంది.



ఉధృతంగా ప్రవహిస్తున్న కించుమండ గెడ్డ

క్లుప్తంగా...

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

చింతపల్లి : మండల కేంద్రంలోని సాయిబాబా గుడి వద్ద ఆదివారం రాత్రి ద్విచక్ర వాహనాన్ని ఇన్నోవా కారు ఢీకొట్టడంతో ఇద్దరు వ్యక్తులకు గాయాలయ్యాయి. మండల కేంద్రానికి చెందిన అప్పలనాయుడు, నాగేశ్వరరావు చిన్నగెడ్డ వైపు నుంచి చింతపల్లి వస్తుండగా జి.కె.వీధి నుంచి నర్సీపట్నం వెళ్తున్న ఇన్నోవా కారు బలంగా ఢీకొట్టింది. ఈ సంఘటనలో అప్పలనాయుడికి తీవ్ర గాయాలు కాగా నాగేశ్వరరావుకు స్వల్ప గాయాలయ్యాయి. స్థానిక సీహెచ్‌సీలో ప్రాథమిక చికిత్స అనంతరం అప్పలనాయుడిని నర్సీపట్నం ఏరియా ఆస్పత్రికి తరలించారు.

బాలికపై అత్యాచారయత్నం

తుమ్మపాల: మైనర్ బాలికపై అత్యాచారానికి యత్నించిన వ్యక్తిపై కేసు నమోదు చేశారు. రూరల్ ఎస్సై నరసింహారావు అందించిన వివరాలు.. అన కాపల్లి మండలం గొలగాం గ్రామంలో మైనర్ బాలిక (9) ఆదివారం తన అమ్మమ్మ ఇంటి వద్ద ఆడుకుంటుండగా అదే ప్రాంతానికి చెందిన మిండి మహాలక్ష్మినాయుడు (40) బాలిక చెయ్యి పట్టుకుని పక్కనే ఉన్న అతడి ఇంటిలోకి తీసుకెళ్లి తలుపులు వేసాడు. అతడి అసభ్య ప్రవర్తన నుంచి తప్పించుకునేందుకు బాలిక బాత్‌రూమ్‌కి వెళ్ళాలని చెప్పి చాకచక్యంగా తప్పించుకుంది. వెంటనే ఇంటికి పరుగులు తీసి తన కుటుంబ సభ్యులకు తెలపడంతో వారు రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అతడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

బాలిక అదృశ్యం

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం మండలంలోని వెదురువాడకు చెందిన బాలిక అదృశ్యమయ్యిందని ఫిర్యాదు వచ్చినట్లు ఎస్ఐ ఉపేంద్ర తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఆగస్టు 23వ తేదీ నుంచి వెదురువాడకు చెందిన జెనీఫర్ అదృశ్యమయినట్లు తెలిపారు. నల్ల డ్రెస్ ధరించిన ఈ బాలిక 9వ తరగతి చదువుతున్నట్లు తెలిపారు.


జెనీఫర్

పిడుగు పాటుకు విద్యార్థి మృతి


పిడుగుపాటుకు మృతి చెందిన విద్యార్థి కిల్లో సూరి

డుంబ్రిగుడ: మండలంలో భారీ వర్షం కురవడంతో పాటు కండ్రుం పంచాయితీ గొంగుగుడ గ్రామ సమీపంలో పిడుగు పడడంతో ప్రమాదం జరిగింది. ఆదివారం చోడి పంట నాట్లు వేసేందుకు రైతులు తమ చేలకు వెళ్లారు. వారితో పాటు పిల్లలు కూడా వెళ్లారు. వాళ్ళంతా ఆడుకుంటుండగా పిడుగు పడింది. ఈ ప్రమాదంలో కిల్లో సూరి (7) మృతి చెందగా కిల్లో జెసీ (4), శృతి (4), అస్విన్ (2) తీవ్ర గాయలపాలయ్యారు. తండ్రి బికారి, తల్లి బుద్రి కూడా పిడుగుపాటుకు గాయపడ్డారు. స్థానికులు వారిని అరకులోయ ఏరియా ఆసుపత్రికి తరలించారు. తల్లిదండ్రులను ఆసుపత్రికి తరలించడంతో కుమారుడి మృతదేహం గ్రామంలో అనాధగా పడి ఉంది. దీంతో గ్రామస్తులు కన్నీరు మున్నీరయ్యారు.

నిబంధనలకు విరుద్ధంగా పరిహారానికి సిఫారసు

- చక్రం తిప్పిన ఓ అధికారి
- సర్వసభ్య సమావేశంలో బయటపడిన బాగోతం

నక్కపల్లి: కంచే చేను మేస్తే కాసే వాడెవడన్నట్లు తయారయింది నక్కపల్లి మండల రెవెన్యూ కార్యాలయ సిబ్బంది పనితీరు. ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురైతే కాపాడాల్సిన సిబ్బంది ఈ భూములకు ప్రభుత్వం నుంచి నష్టపరిహారం చెల్లించేందుకు పైరవీలు ప్రారంభించారు. విశాఖ-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ నిర్మాణంలో భాగంగా గత ప్రభుత్వ హయాంలో నక్కపల్లి మండలంలోని డీఎల్‌పురం, బుచ్చిరాజుపేట, చందనాడ, అమలాపురం, వేంపాడు, రాజయ్యపేట తదితర గ్రామాల్లో 5వేల ఎకరాల భూములు సేకరించారు. ఈ భూముల్లో గ్రామానికి చెందిన ఇద్దరు రైతులు 5 ఎకరాలు ఆక్రమించి సాగు చేస్తున్నారు. చెరువు గర్భాలను, గెడ్డలను, ఉప్పుటేర్లను సాగు చేసినప్పటికీ వారికి పట్టాలు, పరిహారం ఇవ్వడానికి నిబంధనలు వర్తించవు. ఇటీవల ఇక్కడ బాధ్యతలు చేపట్టిన ఒక ఉద్యోగికి ఈ ఆక్రమణదారులు బంధువులు కావడంతో వీరికి పరిహారం ఇప్పించే బాధ్యత భుజాన వేసుకున్నారు.అడ్డగోలుగా ప్రతిపాదనలు తయారు చేసి ఉన్నతాధికారులకు పంపించేశారు.


ఏపీఐఐసీ సేకరిస్తున్న భూముల్లో సర్వే చేస్తున్న సిబ్బంది

అర్హుల జాబితాలో అనర్హుల పేర్లు..

నష్టపరిహారం చెల్లింపుల్లో తమకు అన్యాయం జరిగిందని డీఎల్‌పురం, వేంపాడు గ్రామాలకు చెందిన 57 మంది రైతులు కొన్నాళ్లుగా పోరాడుతున్నారు. తమ చుట్టుపక్కల వారికి పరిహారం చెల్లించి, పాసు పుస్తకాలు లేకపోవడంతో తమను విస్మరించారని ఈ రైతులు మూడేళ్లుగా ఉన్నతాధికారుల చుట్టు తిరుగుతున్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఏపీఐఐసీ అధికారులు, స్థానిక రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించి ఇటీవల గ్రామ సభ నిర్వహించారు. అభ్యంతరాలు రాకపోవడంతో ఈ 57 మందికి పరిహారం చెల్లించేందుకు ఫైలు రెడీ చేసి రైతుల జాబితా ఉన్నతాధికారుల ఆమోదం కోసం పంపించారు. ఇక్కడే సదరు రెవెన్యూ ఉద్యోగి తన తెలివితేటలు ప్రదర్శించారు.ఈ జాబితాతో పాటు, తన బంధువులు ఆక్రమించుకున్న 5 ఎకరాలకు సంబంధించిన పేర్లు కూడా మరో జాబితాగా తయారు చేసి ఉన్నతాధికారుల వద్దకు పరిహారం కోసం పంపించేశారు. ఈ బాగోతం బయటికి పొక్కడం, ఇటీవల జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో అధికార పార్టీ ఎంపీటీసీ సభ్యులతో పాటు, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, వైస్ఎంపీపీ వీసం నానాజీ తదితరులు నిలదీసారు. 5 ఎకరాల గెడ్డను ఆక్రమించుకున్న వారికి పరిహారం ఎలా చెల్లిస్తారని ఈ బాగోతాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించడంతో ఈ ఫైలును అధికారులు పక్కన పెట్టినట్లు సమాచారం. ఈ వ్యవహారంపై తహసీల్దార్ సుబ్రహ్మణ్యశాస్త్రిని వివరణ కోరగా తాను బాధ్యతలు చేపట్టిన తర్వాత కొత్తగా ఎటువంటి ప్రతిపాదనలు పంపలేదన్నారు. తాను రాకముందు జరిగి ఉండవచ్చన్నారు. ఈ 5 ఎకరాలకు పరిహారం కోసం పంపించిన ప్రతిపాదన రద్దు చేయడం జరిగిందన్నారు.

ఆన్‌లైన్ మార్కెటింగ్‌తో సమస్యలు

అనకాపల్లి టౌన్: ఆన్‌లైన్ ద్వారా ఆర్డర్ బుకింగ్ చేసి డెలివరీ ఇవ్వడం వలన స్థానికంగా ఉన్న డిస్ట్రిబ్యూటర్లు ఇబ్బందులు పడుతున్నారని కన్స్యూమర్ ప్రొడక్ట్స్ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు పెతకంశెట్టి శివసత్యనారాయణ (జోసెఫ్) అన్నారు. స్థానిక వైఎంవీఏ హాలులో ఆదివారం అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ప్రజాప్రతినిధులను కలిసి సమస్య పరిష్కారానికి విన్నవించేందుకు సమావేశం తీర్మానించింది. ఈ సమావేశంలో అసోసియేషన్ కార్యదర్శి సురేష్, సభ్యులు నాగు, పి.నర్సింగరావు, వి.పేర్రాజు, వి.బుచ్చిరాజు, వి.కాశీపతి పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న శివసత్యనారాయణ

అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చర్యలు

హుకుంపేట: అక్రమంగా ఇసుక రవాణ చేస్తే చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ రాజ్యలక్ష్మి తెలిపారు. పాడేరు సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకు ఆదివారం మండలంలోని తీగలవలస పంచాయితీ డి.గరుడాపల్లి గ్రామ సమీపంలో మత్స్యగెడ్డ క్వారీ వద్ద ఇసుక రవాణ చేసేందుకు సిద్ధంగా ఉన్న నాలుగు వాహనాలను పట్టుకున్నట్లు తెలిపారు. ఈ వాహనాల విషయం సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లామని తెలిపారు. ఇకపై అక్రమంగా ఇసుక రవాణ చేస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. నాడు-నేడు పనుల నిమిత్తం ఇసుక రవాణ చేసే వారు అనుమతి తీసుకుని ఇసుక రవాణా చేయాలన్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకతో రోడ్లపై, ఇతర చోట్ల కనిపిస్తే చర్యలు తప్పని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.


వాహనాలను పట్టుకున్న తహసీల్దార్ రాజ్యలక్ష్మి, సిబ్బంది

యువరైతును కబళించిన పిడుగు

చోడవరం : ఊహించని పరిణామం ఓ రైతు కుటుంబాన్ని అనాథను చేసింది. కాయకష్టంతో వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న సన్నకారు రైతును పిడుగురూపంలో మృత్యువు కబళించడంతో ఆ చిన్న కుటుంబం రోడ్డున పడింది. వివరాల్లోకి వెళితే... చోడవరం మండలం గౌరీపట్నం గ్రామానికి చెందిన మంగ రమణ (38)అనే యువరైతు వ్యవసాయమే జీవనాధారంగా కుటుంబాన్ని పోషిస్తున్నారు. తనకున్న కొద్దిపాటి పొలంతో పాటు కొంత కౌలుకి తీసుకొని వ్యవసాయం చేస్తున్నారు. ఖరీఫ్ సీజన్ కావడంతో పొలంలో దమ్ములు పట్టి వరి నారు ఉడుపు చేస్తున్నారు. ఆదివారం తనతో పాటు కొందరు రైతు కూలీలను కూలికి పెట్టుకొని తన పొలంలో వరి నారు నాట్లు వేస్తున్నారు. అంతా సజావుగా జరుగుతున్న సమయంలో సాయంత్రం ఒక్కసారిగా పెద్దపెద్ద ఉరుములు, మెరుపులతో ఆకాశం హాహాకారం చేసింది. ఆ సమయంలో నారుమడి నుంచి నాట్లు వేసే వరి పొలంలోకి వరి నారు కట్టలను ఒక మోపుగా కట్టి తలపై పెట్టుకొని మంగ రమణ వెళ్లాడు. ఇంకా తలపై ఉన్న నారుకట్టలను తించకముందే ఒక్కసారిగా పెద్ద శబ్దంతో పిడుగు వచ్చి రమణపై పడింది. అతని తలపై ఉన్న వరినారు కట్టలతో పాటు అతని తల ఆ పిడుగుపాటుకు కాలిపోవడంతోపాటు అతని గుండె అక్కడికక్కడే ఆగిపోయి మృతి చెందాడు. ఊహించని ఈ పరిణామానికి సమీపంలో పొలంలో పనిచేస్తున్న కూలీలంతా షాక్‌కు గురయ్యారు. రమణ పొలంలోనే మృతి చెందడంతో అంతా భయభ్రాంతులకు గురయ్యారు. గాయాలతో అక్కడికక్కడ కుప్పకూలిన రమణను హుటాహుటిన చికిత్స నిమిత్తం ఊర్లోకి తరలించారు. ఇద్దరు చిన్నపిల్లలు ఉన్న రమణ చిన్నవయస్సులోనే ఆకస్మికంగా పిడుగుపడి మృతిచెందడంతో అతని భార్య లక్ష్మితో పాటు పిల్లలంతా బోరున విలపించారు. రమణ మృతిపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించామని ఎస్ఐ విభూషణరావు తెలిపారు.


పిడుగు పడి మృతి చెందిన యువరైతు మంగ రమణ

గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

నర్సీపట్నం: గంజాయి తరలిస్తున్న కేరళకు చెందిన వ్యక్తిని టౌన్ పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. ఎస్సై గోవిందరావు తెలిపిన వివరాలు.. ముందస్తుగా అందిన సమాచారం మేరకు ఆర్టీసీ కాంప్లెక్స్‌లో సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. బస్సు కోసం వేచి ఉన్న కేరళకు చెందిన ఆల్బర్ట్ తోమీ (35) అనే వ్యక్తి బ్యాగ్‌లో 2 కిలోల గంజాయి లభ్యమైంది. నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

బీచ్‌లో యువకుడు గల్లంతు

ఎంవీపీ కాలనీ (విశాఖ తూర్పు): బీచ్‌లో స్నానానికి దిగిన ఇంటర్ విద్యార్థి జగదీష్ (26) గల్లంతవ్వడంపై 3వ పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అశీల్‌మెట్టలోని నారాయణ కళాశాలలో ఎంపీసీ తొలి సంవత్సరం చదువుతున్న జగదీష్ మరో ముగ్గురు స్నేహితులతో కలిసి ఆదివారం మధ్యాహ్నం ఆర్కేబీచ్‌కు వచ్చాడు. అంతా కలిసి స్నానం చేస్తున్న సమయంలో భారీ అలకు జగదీష్ కొట్టుకుపోగా మిగిలిన స్నేహితులు ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. జగదీష్ ఎంవీపీ కాలనీ సెక్టార్ - 1లోని అమ్మ ఆస్పత్రి సమీపంలోని ఓ అపార్టుమెంట్‌లో కుటుంబ సభ్యులతో కలిసి నివసిస్తున్నాడు. ఈ ఘటనపై అందిన సమాచారం మేరకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టగా జగదీష్ ఆచూకీ దొరకలేదు. అతని తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, సముద్ర తీరం వెంబడి గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని త్రీ టౌన్ పోలీసులు వెల్లడించారు.


జగదీష్ (ఫైల్)



సాక్షి క్లాసిఫైడ్స్

Education

■ **A.U. డిస్టెన్స్ డిగ్రీ, PG & A.P. Open** స్కూల్ 10th మరియు Inter One sitting అడ్మిషన్లు జరుగుచున్నవి. ఫోన్: 73862 63237, 90590 86040 [V- 1399]

■ పద్మావతి స్కూల్ ఆఫ్ నర్సింగ్ విశాఖపట్టణం నందు Staff Nurses" శిక్షణ కొరకు Admissions ప్రారంభమైనవి. ఇంటర్మీడియట్ పాసైన విద్యార్థిని / విద్యార్థులకు ప్రభుత్వం చేత SC / ST / BC వారికి Scholarship లభించును. సంప్ర: 81423 73735 / 94402 89937. [L-662]

Real Estate

FLAT FOR SALE

■ **1500 Sft Flat, North Facing, 1st** Flr, Car Parking, Lift etc. 10yrs Old. Nr. Sketing Park, 60 Ft Rd, Muralinagar, No Brokers Plz. Ph : 98851 28080 [V- 1407]

■ **3 BHK Flats 1250 Sft North &** South Facing with Super Delux Facilities for Sale at P.M.Palem. Ph : 77300 77282, 91336 14883 [V-541]

■ పెందుర్తికి దగ్గర్లో అన్ని వసతులతో 2 Bed Room Flats కలవు. భీమిలి సముద్రపు ఫెసెంగ్‌తో ప్లాట్స్ కలవు. ఫోన్ : 81215 32500 [V-2255]

FOR LEASE

■ **లీజుకు ఇవ్వబడును. 30 ఆవులు, 150** గొర్రెలు మరియు 3000 నాటు కోళ్లు, 4 బోర్లు, 40 ఎకరాలలో షెడ్లు, నివాసానికి ఇల్లు కలదు. ఫోన్ : 63006 87546 [V-1227870]

■ **Bumper "Festival Offer" 2022,** Ready to Occupy Flats Land Owner Occupation Certificate 1315 SFT 2/ 3 BHK 200/- discount on SFT for the first 5 booking customers. Marikavalasa Madhurawada Landmark: Pollocks International School Toyota Showroom. Contact: 9966121196, 9381203466. [WB-27075]

■ **Sale MVP Colony (sec 1),** Sai Maruthi Residency, 1025sqft. Ph No: 9052558771 [WB-24980]

PLOT FOR SALE

■ **GVMC పరిధిలో 5 లక్షలకే 116 గజాలు** స్టీల్‌ప్లాంట్‌కి 7 కి.మీ.లో, దువ్వాడకి 9 కి.మీ.లో, అనకాపల్లి 7 కి.మీ.లో డైరెక్ట్ పార్టీ సేల్. ఫోన్ : 62810 62644 [V- 5207]

TO - LET

■ **1765 Sft. 3 BHK / 3 Bathrooms** Flat, E/F Ground floor, Car parking MVV Pallavi apt. Lawsonsbay colony. VSP. Ph : 99497 16276, 82478 75143 [V- 791758]

Services

ఆయుర్వేదం

■ బొల్లి, తెల్లమచ్చలు, సొరియాసిస్‌లకు ఎటువంటి పత్యం లేని చికిత్స కలదు. మందులు ఉచితంగా ఇవ్వబడును. సంప్ర।। 9603055647, 7995392747 [G-593]

CHANGE OF NAME

■ **I, Sana Fathima W/o: Yahiya** Sikander Mohammad R/o 39-33-106/2, HIG-50, Vuda Layout, Near East Park, Madhavadhara, Visakhapatnam have changed my name from Sana Fathima Ghias Ahmed Baig to Sana Fathima for all future purposes. [WB-27212]

GOLD LOANS

■ **లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్** తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 76]

■ బంగారం బ్యాంకులలో ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నది మా డబ్బుతో విడిపించి ఈరోజు ఆన్‌లైన్ ధరకు కొనబడును. స్పాట్‌క్యాష్. వెండి కూడా కొనబడును. ✆ 88978 87700 [B-773]

OLD AGE HOME

■ విశాఖ లైఫ్ కేర్ సీతమ్మధార డాక్టర్స్ కోలనీలో వృద్ధులకు, మంచాన వున్నవారికి ఆధునిక వసతులతో పాటు భోజన, డాక్టర్స్, నర్స్, ఆయా సదుపాయం. మీ ఇంటి వద్దకే మా సేవలు. ఫోన్ : 98482 99968, 98487 99968 [V-11215]

Wanted

■ పరవాడ ఫార్మా కంపెనీలో పనిచేయుటకు 10th పాసైన మేల్ సెక్యూరిటీ సూపర్‌వైజర్లు / సెక్యూరిటీ గార్డులు కావలెను. 8 గంటల డ్యూటీ, 26 రోజులకి జీతం : 16,000 మరియు 14,800. ఫోన్ : 95025 69929 [V-1411]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉండి పార్ట్/ఫుల్ టైమ్‌గా వర్క్ చేస్తూ 10,000– 15,000 వరకు సంపాదించే అవకాశం. ఫ్రీ బుక్‌లెట్ కొరకు. 8309974722 [G-784297]

■ భారత్ బ్యాంక్ హౌసింగ్ ఫైనాన్షియల్ సర్వీసెస్‌లో పనిచేయుటకు డిగ్రీ చదివిన ఫిమెల్స్ టెలికాలర్స్ / కంప్యూటర్ ఆపరేటర్స్‌గా పనిచేయుటకు కావలెను. వయస్సు : 23సం॥లోపు, జీతం : 15వేలు. ఫోన్ : 99661 82900 [V- 791754]

■ బ్యాంకింగ్ రంగంలో పనిచేయుటకు డిగ్రీ/ B.Tech / MBA చదివిన 25సం॥ లోపు ఫిమెల్స్ కావలెను. జీతం : 15వేలు + ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. ఫోన్ : 93855 55588 [V-791756]

■ బ్యాంకింగ్ రంగంలో పనిచేయుటకు 10th to డిగ్రీ వరకు చదివిన యువకులు కావలెను. వయస్సు : 25సం॥లోపు, జీతం : 20K to 30K. ఫోన్ : 95155 93923 [V- 791755]

■ **Wanted Lady Teachers To Teach** Telugu & Hindi From 3rd to 7th. Ideal Lead School Rajeev Nagar Road, Kurmannapalem. Ph : 92992 56828 [V-1148]

■ **Part Time work from home with** team support Eligibility : all 18 years above employees, students, housewife retired persons. Ph : 80960 63381 [V-9600]

■ **Wanted Exp. Front Offce Asst.** (M/F), Bell boys, House Keeping Staff for Eesha Elite Hotels, Dabagardens. Ph : 89777 79577, 98491 29931 [V-3128]

■ **District wise Marketing** Managers Male & Female, Good Salary + Percentage. Contact: 9059481146, 9059681146 [G-598]

■ ప్రముఖ బ్యూటీ పార్లర్ నందు వర్క్ చేయుటకు టెలీకాలర్స్, హౌస్‌కీపింగ్, స్పాథెరపిస్టులు కావలెను. ✆ 79935 85613, 80968 72460 [B-381]

■ శామ్ టొబాకో ఇండియా ప్రైవేట్‌లిమిటెడ్ వారి ఉత్పత్తులను విక్రయించడానికి విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం ప్రాంతాలవారీగా స్టాక్ పాయింట్, డిస్ట్రిబ్యూటర్స్ మరియు ASM, SO మరియు ISR కావలెను. PH:9502151416, 8884553403. [S-745989]

■ ఋషికొండ, ఎండాడ ఏరియాలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. 8 hrs. డ్యూటీ, జీతం : రూ.15,000/– సంప్రదించండి ✆: 97057 67888, 97051 56111 [R-169]

■ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇండస్ట్రీ యందు పర్మినెంట్‌గా చేయుటకు B.Tech, డిప్లమా, ITI (ALL), Any డిగ్రీ, MBA (HR) స్త్రీ/ పు కావలెను. జీ: 15–45 వేలు. 9110562794. [M-1176850]

■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చూసుకోవడానికి స్త్రీలు/ పురుషులు/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 16k - 30k. ఫోన్: 9640258899 / 9640198899. [H-783623]

■ ప్రముఖ **ISO Certified** కం.లో పనిచేయుటకు అనుభవం గల సూపర్ వైజర్స్, ఫీల్డ్‌ఆఫీసర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, హెల్పర్స్ కావలెను. జీతం: 16K-22K కన్సల్టెన్సీ కాదు. అచ్చుతాపుం. 9989806121 [HA-8337]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి క్లాసిఫైడ్స్ లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.

అనకాపల్లి	: 9010546644
యలమంచిలి	: 9951602901
చోడవరం	: 9010210265
నర్సీపట్నం	: 9010234557
పాడేరు	: 9010973030

విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా
నాలుగు లైన్లు రూ.325/-
అదనపు లైను రూ.100/-
+ 5% జి.ఎస్.టి. అదనం

సీతాఫలాలకు మార్కెటింగ్ సౌకర్యం

- వంట్లమామిడిలో షెడ్ల నిర్మాణం
- ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

సాక్షి,పాడేరు : సీతాఫలాల మార్కెట్‌కు గుర్తింపు పొందిన వంట్లమామిడి ప్రాంతంలో షెడ్ల నిర్మాణంతో పాటు గిట్టుబాటు ధరతో కూడిన మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తామని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి హామీ ఇచ్చారు. ఆదివారం వంట్లమామిడి వారపుసంత ప్రాంతానికి గిరిజన రైతులు కావిళ్లతో సీతాఫలాలను మోసుకు వచ్చారు. ఆయా గిరిజన రైతులతో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ తమర్భ నర్సింగరావు దంపతులు మాట్లాడారు. మార్కెటింగ్ సమయంలో రోడ్ల పైనే కావిళ్లతో నిరీక్షిస్తున్నామని, షెడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని సీతాఫలం రైతులు ఎమ్మెల్యేను కోరారు. వంట్లమామిడి, 12వ మైలురాయి ప్రాంతంలో నిత్యం సీతాఫలాలతో పాటు సీజనల్ వారీగా పండ్ల వ్యాపారం జరుగుతున్నందున షెడ్ల నిర్మాణం చేపడతామన్నారు.

గిట్టుబాటు ధర తదితర సౌకర్యాల కల్పనకు కలెక్టర్, ఐటీడీఏ పీవోల దృష్టికి తీసుకువెళ్తామన్నారు. విశాఖపట్నంలోని పలు ప్రాంతాల్లోని రైతు బజార్లలో కూడా గిరిజన ఉత్పత్తులను విక్రయించుకునేందుకు సాధ్యసాధ్యాలను పరిశీలిస్తామని చెప్పారు.



వంట్లమామిడి సంతకు సీతాఫలాలు మోసుకువచ్చిన రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, డాక్టర్ నర్సింగరావు

పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి

- అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

అరకులోయ రూరల్: పరిశుభ్రతపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ సూచించారు. మండలకేంద్రమైన అరకులోయ పట్టణంలో పార్టీ శ్రేణులతో కలిసి ఆయన ఆదివారం మార్నింగ్ వాక్ నిర్వహించారు. కొండవీధి, కంఠబంసుగుడ, జెడ్పీ కాలనీ, బీకాలనీతో తదితర ప్రాంతాల్లో ఆయన సీసీ రోడ్లు, రహదారులు, డ్రైనేజీలు, మార్కెట్‌యార్డులను పరిశీలించారు. వీధుల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలన్నారు. వర్షాలకు అధ్వానంగా మారిన డ్రైనేజీలను మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. పారిశుధ్య కార్మికుల సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి శ్రీను, వైస్ ఎంపీపీ కిల్లో రామన్న, వైఎస్సార్‌సీపీ నేతలు శెట్టి అప్పాలు, రఘునాథ్, యాసిన్, సింహాచలం, కృష్ణారావు, శివ, రామూర్తి, అర్జున్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ కార్యకర్తకు పరామర్శ

అరకులోయ రూరల్: వైఎస్సార్ సీపీ సీనియర్ కార్యకర్త గెమ్మెలి బాబురావును ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ,పార్టీ శ్రేణులు పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్నట్టుగా తెలుసుకున్న ఎమ్మెల్యే ఆయన ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు.



పారిశుధ్య కార్మికుల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

వైద్య శిబిరాలు అభినందనీయం

చింతపల్లి : మారుమూల గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించడం అభినందనీయమని మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జల్లి హలియారాణి అన్నారు. మండలంలోని తాజంగి పంచాయతీ కోరుకొండలో ఆదివారం ఇండోర్‌మెంట్ సంస్థ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్యాధికారి సంజీవరావు ఆధ్వర్యంలో గిరిజనులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అరకు పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్, వ్యవసాయ కమిటీ డైరెక్టర్ శాంసోన్, సూపర్‌వైజర్ జోషఫ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రోగులకు మందులు పంపిణీ చేస్తున్న హలియారాణి, సుధాకర్

ప్రశాంత వాతావరణంలో చవితి ఉత్సవాలు

పాడేరు సీఐ సుధాకర్

సాక్షి,పాడేరు : పాడేరు సర్కిల్ పరిధిలోని పాడేరు, హుకుంపేట, పెదబయలు, ముంచంగిపుట్టు మండలాల్లో అన్ని వర్గాల భక్తులు వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పాడేరు సీఐ సుధాకర్ సూచించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామాల్లో వినాయక చవితి ఉత్సవాలకు మండపాలు ఏర్పాటు చేసేందుకు స్టేషన్ అనుమతి తప్పనిసరి అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, కృత్రిమ రంగులు ఉపయోగించిన గణేష్ ప్రతిమలను వినియోగించరాదని, మట్టి గణనాథుని విగ్రహాలను ఉపయోగించాలన్నారు. గణేష్ ఉత్సవాల నిర్వహణ సమయంలో రోడ్లు బ్లాక్ అవడం, ఇతర ట్రాఫిక్ సమస్య లేకుండా సురక్షిత ప్రాంతాల్లో మండపాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. విగ్రహ పరిమాణం, బరువు, ఎన్ని రోజులు నిర్వహిస్తారు, నిమజ్జనం తేది, సమయం పోలీసు స్టేషన్‌కు తెలియజేయాలన్నారు. దీపారాధన సమయంలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా కమిటీ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వినాయక చవితి ఉత్సవాల పేరుతో బలవంతపు వసూళ్లు, దర్శనాల టికెట్లు పెట్టరాదని, గణేష్ ఉత్సవాలను నిబంధనల మేరకే భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

క్లుప్తంగా...

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

గూడెంకొత్తవీధి : మావోయిస్టు ప్రాబల్య ప్రాంతంగా పేరొందిన మారుమూల గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించనున్నట్టు ఎంపీపీ బోయిన కుమారి తెలిపారు. ఆదివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని దేవరాపల్లి పంచాయతీ పరిధిలో లక్కవరం, సాగులు, చీడిగొంది, ఈతరెబ్బలు, బూసుల, మల్లికార్జులు, తోకచెలక గ్రామాల్లో సోమవారం నిర్వహించే ఈ కార్యక్రమానికి పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి హాజరవుతున్నట్టు ఆమె తెలిపారు. అన్నిశాఖల అధికారులు, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచులు, పార్టీ నాయకులు హాజరై విజయవంతం చేయాలని ఆమె కోరారు.

నేడు రాజ్‌మా విత్తనాల పంపిణీ

గిరిజన రైతులకు 90శాతం రాయితీపై ప్రభుత్వం అందుబాటులో తెచ్చిన రాజ్‌మా విత్తనాలు పంపిణీ చేయనున్నట్టు వ్యవసాయ అధికారి మధుసూదన్ తెలిపారు.

చింతపల్లి రూరల్: మండలంలోని చిన్నగెడ్డలో సోమవారం పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి పర్యాటించనున్నారు. రాయితీపై రాజమా విత్తనాలను రైతులకు అందజేస్తారని జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య తెలిపారు.

ప్రజలతో ఫ్రెండ్లీ పోలీసింగ్



బాధ్యతలు స్వీకరించిన రాజారావు

కొయ్యూరు: ప్రజలతో స్నేహపూర్వక పోలీసింగ్‌ను కొనసాగిస్తానని కొయ్యూరు ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన పున్నమిరెడ్డి రాజారావు తెలిపారు. అల్లూరి నడయాడిన ఈ ప్రాంతంలో విధులు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



నర్సతి జంక్షన్ వద్ద వాహన రికార్డులు తనిఖీ చేస్తున్న ఎస్ఐ శ్రీనివాస్

జి.మాడుగుల: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, డ్రైవింగ్ లైసెన్సు, వాహన రికార్డులు దగ్గర ఉంచుకోవాలని లేదంటే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ శ్రీనివాస్ హెచ్చరించారు. పాడేరు–జి.మాడుగుల, చింతపల్లి రోడ్డు మార్గంలోను నర్మతి జంక్షన్ రోడ్డులో ఆదివారం ఆయన వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ రోడ్డు మార్గాల్లో రాకపోకలు సాగించే వాహనాలకు తనిఖీ చేసి అనుమానితులు ప్రశ్నించి వదిలిపెట్టారు. అపహరణకు గురైన రెండు బైక్‌లను ఆయన రికవరీ చేశారు.

కార్యదర్శికి వీడ్కోలు



పాలమామిడిలో అచ్చంనాయుడును సత్కరిస్తున్న రామకృష్ణ

జి.మాడుగుల: మండలంలో పాలమామిడి పంచాయతీ కార్యదర్శిగా పనిచేసి మాడుగుల మండలం ఒమ్మలికు బదిలీ అయిన జె అచ్చం నాయుడుకు ఆదివారం సర్పంచ్‌ల పోరం మండల అధ్యక్షుడు,పాలమామిడి సర్పంచ్ సురభంగి రామకృష్ణ, గ్రామ సచివాలయ ఉద్యోగులు, గ్రామ వలంటీర్లు శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు.

అన్నదాతకు అండగా తాజంగి

- రూ.25 లక్షలతో మరమ్మతులు
- మెరుగుపడిన పంట కాలువలు
- పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి చొరవతో సమస్య పరిష్కారం



తాజంగి జలాశయం



మరమ్మతులు చేపట్టిన కాలువ

చింతపల్లి: మండలంలోని తాజంగి రిజర్వాయర్‌కు మరమ్మతులు చేపట్టడంతో ఆయకట్టుదారుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి చొరవతో ఐటీడీఏ రూ.25 లక్షలు నిధులు మంజూరు చేసింది. వీటితో కాలువలకు మరమ్మతులు చేపట్టారు. శివారు పొలాలకు నీరందడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 1953లో జోలాపుట్ రిజర్వాయర్ నిర్మాణ సమయంలో నిర్వాసితులైన 250 కుటుంబాలకు ప్రభుత్వం తాజంగిలో పునరావాసం కల్పించింది. జీవనోపాధికి 1500 ఎకరాలు వీరికి కేటాయించింది. వీటికి నీరందించేందుకు అప్పట్లో రాతికట్టుతో రిజర్వాయర్ నిర్మించారు. తరువాత కాలంలో జలాశయాన్ని అభివృద్ధి చేశారు. దీనిలో భాగంగా అప్పటిలో సిమెంటు కాలువలు, గోడలు నిర్మించారు. తాజంగితోపాటు కిటుముల, లమ్మసింగి, కొత్తపాకలు పంచాయతీలకు చెందిన సుమారు 30 గ్రామాలకు పైగా గిరిజన రైతులు సాగు చేసుకునేందుకు వీలుగా దాదాపు ఏడు కిలోమీటర్ల మేర కుడి, ఎడమ కాలువలను నిర్మించారు. చింతపల్లి, జి. మాడుగుల మండలాల సరిహద్దుల్లో ఉన్న ఈ జలాశయానికి కొండలపై నుంచి వచ్చే నీరంతా దీనిలో చేరుతోంది. జలాశయంలో కొన్నేళ్లుగా పూడిక పేరుకుపోయింది. కుడి, ఎడమ కాలువలు దెబ్బతినడంతో నీరంతా వృథాగా పోతోంది. గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యను గుర్తించిన ఎమ్మెల్యే ఐటీడీఏ నుంచి రూ.25 లక్షల నిధులు మంజూరు చేయించారు. వీటితో కాలువలకు పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టారు.

రైతుల సమస్యలపై సత్వర స్పందన



రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం సత్వరం స్పందిస్తుంది. ఐటీడీఏ కేటాయించిన రూ.25 లక్షలతో రిజర్వాయర్‌కు మరమ్మతులు చేపట్టాం. కాలువలు మెరుగుపడ్డాయి. దీంతో సాగునీటి సమస్య పరిష్కారమైంది.

– కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, పాడేరు ఎమ్మెల్యే

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం



పరామర్శిస్తున్న ఏపీ ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు

చింతపల్లి : మండలంలోని తాజంగి కస్తూర్బా పాఠశాలలో పదో తరగతి చదువుతూ ఇటీవల మృతి చెందిన గీతా మాధురి కుటుంబానికి అండగా ఉంటామని ఏపీ ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు అన్నారు. ఆదివారం మడిగుంట గ్రామాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు కూడా అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ప్రభుత్వ పరంగా కుటుంబానికి అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. మాధురి మృతిపట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెదబరడ సర్పంచ్ సమిడి గోపాల్, ఎంపీటీసీ సభ్యుడు లోవరాజు, పాడేరు మాజీ మండల అధ్యక్షుడు కూడా సింహాచలం, బీఎస్ఎన్ఎల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ముదిలి త్రినాథ్, బద్దు సందీప్, వార్డుసభ్యులు, వైఎస్సార్‌సీపీ నేతలు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు ప్రభుత్వ విప్ ధర్మశ్రీ పరామర్శ



రావికమతం: ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురై, విశాఖ ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన కొత్తకోట మాజీ సర్పంచ్ బేతా రాజారావును ప్రభుత్వ విప్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఆదివారం పరామర్శించారు. ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని, అవసరమైనప్పుడు తన సహాయానికి వెనుకాడవద్దని సూచించారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు పాల్గొన్నారు.

సంపంగి గెడ్డపై బ్రిడ్జి నిర్మాణం

- రూ.4 కోట్లు మంజూరు
- అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ



బ్రిడ్జి నిర్మించే ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

డుంబ్రిగుడ: మండలంలోని సంపంగి గెడ్డపై బ్రిడ్జి నిర్మాణానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. ఆదివారం ఆయన బ్రిడ్జి నిర్మించే ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుద్‌హుద్ తుపాను సమయంలో కొట్టుకుపోయిన బ్రిడ్జిని నిర్మించే విషయంలో అప్పటి టీడీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతిపాదనలు పంపించగా రూ.4 కోట్లు మంజూరైందన్నారు. టెండర్ ప్రక్రియ పూర్తయిన తరువాత వచ్చే నెలలో బ్రిడ్జి నిర్మాణం చేపడతామని చెప్పారు. ఇలావుండగా సంపంగిగెడ్డలో ప్రజలు రాకపోకలు సాగించేందుకు వీలుగా సొంతనిధులు రూ.80 వేలు వెచ్చించిన కితలంగి పంచాయతీ సర్పంచ్ సుబ్బారావును ఎమ్మెల్యే అభినందించారు. శాలువా కప్పి సత్కరించారు. వైఎస్సార్ సీపీ నాయకులు బాక సింహాచలం, మాజీ జెడ్పీటీసీ శ్రీరాములు, మాజీ ఎంపీటీసీ కృష్ణారావు, బాబూరావు, బీసీ సెల్ అధ్యక్షుడు మురళీ, చిరంజీవి పాల్గొన్నారు.

పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం



శరభన్నపాలెంలో తుప్పలను తొలగిస్తున్న కూలీలు

కొయ్యూరు: పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తున్నామని శరభన్నపాలెం సర్పంచ్ కె సత్యనారాయణ తెలిపారు. శరభన్నపాలెంలో రోడ్డుకు ఇరువైపులా పెరిగిన తుప్పలను ఆదివారం ఆయన ఆధ్వర్యంలో తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీని పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఎప్పటికప్పుడు బ్లీచింగ్ చేస్తూ దోమలను నివారిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

సీసీ రోడ్డు ప్రారంభం



ఏనుగుగొందిలో సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న సర్పంచ్ హనుమంతరావు

జి.మాడుగుల: సొలభం పంచాయతీ ఏనుగుగొంది గ్రామంలో ఆదివారం సీసీ రోడ్డు నిర్మాణ పనులను వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు, సొలభం సర్పంచ్ ఐసరం హనుమంతరావు ప్రారంభించారు. ఉపాధి హామీ పథకంలో మంజూరైన రూ.10 లక్షలతో పనులు చేపట్టారు. వైఎస్సార్‌సీపీ నేతలు మత్స్యకొండబాబు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

జీకేవీధి ఎంఈవోగా చంద్రశేఖర్

గూడెంకొత్తవీధి : మండల విద్యాశాఖ అధికారిగా ఎం.చంద్రశేఖర్ నియమితులయ్యారు. ఇప్పటి వరకు ఇక్కడ ఇన్‌చార్జి మండల విద్యాశాఖ అధికారిగా కురుసా నాగభూషణం పనిచేశారు. ఈయన జి.మాడుగుల విద్యాశాఖ అధికారిగా కొనసాగిస్తూ గ్రేడ్–2 ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న చంద్రశేఖర్‌ను నూతనంగా విద్యాశాఖ అధికారిగా నియమించింది. చంద్రశేఖర్ పెదవలస ఆశ్రమ పాఠశాలలో గ్రేడ్–2 ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు.

బొర్రాకు రూ.1.5 లక్షల ఆదాయం

అనంతగిరి: మండలంలోని బొర్రా గుహలకు పర్యాటకులు అంతంతమాత్రంగానే వచ్చారు. శనివారం 1300 మంది తిలకించగా రూ.90 వేల ఆదాయం వచ్చింది. ఆదివారం రెండు వేల మంది పర్యాటకులు సందర్శించగా రూ.15 లక్షల ఆదాయం వవచ్చిందని మేనేజర్ గౌరీ శంకర్ తెలిపారు. పర్యాటకుల సంఖ్య ఆశించనస్థాయిలో లేకపోవడం నిర్వహణపై ప్రభావం చూపుతోంది.

చవితి ఉత్సవాలకు అనుమతి తప్పనిసరి

జి.మాడుగుల: గ్రామాల్లో ఈ నెల 31 నుంచి నిర్వహించే చవితి ఉత్సవాలకు పోలీసుస్టేషన్ నుంచి అనుమతి తీసుకోవాలని ఎస్ఐ శ్రీనివాస్ సూచించారు. ఉత్సవాల్లో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా కమిటీ సభ్యులు బాధ్యత వహించాలని ఆయన సూచించారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి

ముంచంగిపుట్టు: మండలంలోని సుజనకోట పంచాయతీ కొత్త సుజనకోటలో రూ.1.2లక్షల జెడ్పీ నిధులతో బోరు నిర్మాణానికి ఎంపీపీ సీతమ్మ, సర్పంచ్ రమేష్ ఆదివారం శంకుస్థాపన చేశారు. జెడ్పీ చైర్‌పర్సన్ భర్త మూర్తి, జయదేవ్, దామోదరం, రఘునాథ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ గిరిపుత్రి ఓ ద్రౌపది ముర్మ్ము కావాలి

- మంచి విద్య, మానవతా విలువలు నేర్చుకోవాలి
- శ్రీ పీఠం నిర్వాహకులు పరిపూర్ణానంద స్వామీజీ
- అడ్డతీగలలో ఘనంగా గిరిపుత్రి విజయోత్సవ సభ

అడ్డతీగల: 'ప్రతీ గిరిపుత్రిక ఒక ద్రౌపదిముర్ములా తయారు కావాలి. గిరిపుత్రుల జీవితాల్లో గణనీయమైన మార్పులకు నాంది పలకాలి' అన్నారు కాకినాడ శ్రీ పీఠం నిర్వాహకులు, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త పరిపూర్ణానంద స్వామీజీ. గిరిపుత్రుల్లో దేశభక్తి, సామాజిక దృక్పథం పెరిగేలా శ్రీ పీఠం తరపున కృషి చేస్తామన్నారు. గిరిజన మహిళ ద్రౌపది ముర్మును రాష్ట్రపతిగా ఎన్నుకున్న సందర్భంగా అడ్డతీగలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో హిందూ నేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన విజయోత్సవ సభకు స్వామీజీ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ముందుగా భారతమాత చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం స్వామీజీ గిరిజనులను ఉద్దేశించి మాట్లాడారు. గిరిపుత్రుల జీవితాల్లో వెలుగులు నింపాలనే ఉద్దేశంతో శ్రీపీఠం తరపున గ్రామీణ ప్రాంతాల్లో సంధ్యా గురుకులాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పటికే 30 సంధ్యా గురుకులాలు ఏర్పాటు చేసి, వాటి ద్వారా బాలల్లో చిన్నతనం నుంచి దేశభక్తితో పాటు సామాజిక దృక్పథం పెరిగేలా చేస్తున్నామన్నారు. మంచి విద్యతో పాటు మానవతా విలువలు ఒంటబట్టించుకుంటే సామాజిక మార్పు తథ్యమన్నారు. బాల్యం నుంచి వీటిని అలవర్చాల్సి ఉందన్నారు.

మహనీయులే ఆదర్శం

ఎంతో క్రమశిక్షణతో ఉన్నత చదువులు చదువుకుని, పేదరికాన్ని జయించి, కఠోరమైన శ్రమతో ఉన్నత స్థానాలకు చేరిన వారిని ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలన్నారు. ఇటువంటి లక్షణాలు నిండుగా



సభలో మాట్లాడుతున్న పరిపూర్ణానంద స్వామీజీ

ఉన్న ద్రౌపదిముర్ము దేశ అత్యున్నతమైన రాష్ట్రపతి పదవిని అలంకరించారన్నారు. ఒక గిరిజన స్త్రీ అంతటి స్థానానికి చేరుకోవడం ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. ఇటువంటి వ్యక్తుల ఆలోచనలు, ఆచరణలు మననం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో హిందూ నేషన్ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు కురసం రాజుబాబు, కార్యదర్శి తోట రామకృష్ణ, గిరిజన సంఘాల ప్రతినిధులు బొగ్గుల కాటంరెడ్డి, జర్తా సత్యనారాయణ, వీహెచ్‌పీ నేత భావన్నారాయణ, ఆర్‌ఎస్‌ఎస్ నేత వేణుం వెంకటరత్నం, పలువురు గిరిజనులు పాల్గొన్నారు.

మనమూ చేద్దాం మట్టి గణపతిని..

వినాయకుని పండుగ వస్తోంది! వినాయక చవితి రోజు మీరు పుస్తకాలు, పూజలో ఉంచి, గణపతికి ఇష్టమైన మధురమైన పిండి వంటలు ఆరగింపజేసి, మీ కోరికలన్నీ కోరే సమయం ఆసన్నమైంది. అయితే మీరు పూజించాల్సిన వినాయకుణ్ని మీరే మీ చిట్టి చేతులతో తయారు చేస్తే 'గణాధిపతి' ఎంతో సంతోషించి వరాలనిస్తాడు. మాకు విగ్రహం చేయడం రాదని చింతించకండి. విగ్రహం తయారు చేసే విధానం గురించి 'సాక్షి' మీడియా గ్రూప్, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి వారి సహకారంతో మీకు శిక్షణనిచ్చేందుకు ఉచిత శిబిరాన్ని నిర్వహిస్తోంది.

ఈ నెల 30వ తేదీన జరిగే ఈ కార్యక్రమంలో 5 నుంచి 16 సంవత్సరాల లోపు ఉన్న బాలలందరూ పాల్గొనవచ్చు. దీనికి ఎటువంటి రుసుము చెల్లించ నక్కరలేదు. బంకమట్టిని సైతం నిర్వాహకులే ఉచితంగా ఇస్తారు. మీరు దిగువ తెలిపిన నంబర్లకు ఫోన్ చేసి పేర్లను నమోదు చేసుకుంటే చాలు. పర్యావరణానికి మేలు చేసే విధంగా మట్టిని ప్రతిమలుగా మలిచి, రూపొందించే విధానాన్ని నేర్పిస్తారు. ఇంకెందుకు ఆలస్యం మీరు కూడా ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొని, మీరు తయారు చేసిన వినాయక ప్రతిమలను ఇంటికి తీసుకెళ్లి పూజించండి. శిక్షణకు వచ్చేవారు పాత వాటర్ బాటిల్, పాత వస్త్రం వెంట తీసుకురండి.

అవిఘ్నమస్తు.. అభీష్ట సిద్ధిరస్తు..

శిబిరం చిరునామా : రామకృష్ణ స్కూల్, ఎన్‌ఎస్‌టీఎల్ పక్కన, ఎన్‌ఏడీ జంక్షన్, విశాఖపట్నం

తేదీ: 30-08-2022 (మంగళవారం)

సమయం: ఉదయం 9.30 నుంచి 12.30 వరకు.

రిజిస్ట్రేషన్లకు సంప్రదించవలసిన

ఫోన్ నంబరు : 96660 13544

ఉత్సాహంగా క్రీడా పోటీలు



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న జగన్మోహనరావు, సింహాచలం

సాక్షి, పాడేరు : స్థానిక తలారిసింగి ఆశ్రమ పాఠశాల మైదానంలో ఆదివారం క్రీడాపోటీలు ఉత్సాహంగా జరిగాయి. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 27, 28 తేదీల్లో పాడేరు డివిజన్‌లోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించారు. ఆర్చరీ, వాలీబాల్, అథ్లెటిక్స్, స్కేటింగ్, బ్యాడ్మింటన్, ఖోఖో తదితర పోటీల్లో విద్యార్థులంతా హుషారుగా పాల్గొన్నారు. ముందుగా ఆయా పాఠశాలల క్రీడాకారులను జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి ఎ.జగన్మోహన్ రావు, జిల్లా కన్వీనర్ సోమెలి సింహచలం పరిచయం చేసుకున్నారు. విజేతలకు క్రీడా దినోత్సవం సందర్భంగా సోమవారం కలెక్టర్ సుమిత్‌కుమార్ చేతుల మీదుగా బహుమతులు అందజేస్తామని జగన్మోహనరావు తెలిపారు. కార్యక్రమంలో పలు ఆశ్రమ పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు, పీఈటీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భర్తకు అంత్యక్రియలు చేసిన భార్య

కశింకోట: భర్త అకస్మాత్తుగా మరణిస్తే భార్యకు భరించలేనంత బాధ. కానీ అంత్యక్రియలు కూడా తానే చేయాల్సి వస్తే.. తాళికట్టిన భర్తకు తానే స్వయంగా తలకొరివి పెట్టాల్సి వస్తే.. ఆమె వేదన వర్ణనాతీతం. అలాంటి సంఘటనే ఆదివారం సాయంత్రం కశింకోట మండలంలో చోటు చేసుకుంది. కుమారుడు విదేశాల్లో ఉండటంతో భర్తకు అంత్యక్రియలు భార్యే చేయాల్సి వచ్చింది. వివరాలివి.. స్థానిక గవరపేటకు చెందిన కూలీ దొడ్డి వెంకటరావు(50) అనారోగ్యంతో అకస్మాత్తుగా మృతి చెందారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమారుడు గణేష్ పోలండ్‌లో ఉద్యోగం చేస్తున్నారు. గణేష్ దూరంగా ఉండటంతో అంత్యక్రియలకు రాలేని పరిస్థితి. ఈ నేపథ్యంలో భార్య పార్వతియే వెంకటరావుకు అంత్యక్రియలు చేసి, తలకొరివి పెట్టారు. కుమారుడు ఉన్నా సంప్రదాయంగా తలకొరివి పెట్టే అవకాశం లేకపోవడంతో పలువురు నిట్టూర్చారు. పార్వతికి ధైర్యం చెప్పి ఓదార్చారు.

తండ్రి పేరు తరతరాలు నిలిచేలా..

- ఆయన చదివిన పాఠశాలకు నిధులు అందజేత
- నర్సింహమూర్తి పేరిట వంటషెడ్డు నిర్మాణం

పుట్టిన ఊరికి ఎంతో కొంత సేవ చేయాలి.. కన్నవారి పేరు ప్రతిష్ఠలు కలకాలం నిలిచేలా రుణం తీర్చుకోవాలి అని భావించారు నర్సీపట్నానికి చెందిన ప్రముఖ వ్యాపారి సుత్తాపల్లి శ్రావణ్‌కుమార్. తన తండ్రి సుత్తాపల్లి నర్సింహమూర్తి చదివిన పాఠశాలకు చేయూతనిచ్చేందుకు ముందుకు వచ్చారు. రూ.1.50లక్షలతో ఆయన పేరిట వంటషెడ్డు నిర్మించి, ఆదర్శంగా నిలిచారు.



జెడ్పీ హైస్కూల్‌లో నూతనంగా నిర్మించిన వంట షెడ్డు (ఇన్‌సెట్) దాత సుత్తాపల్లి శ్రావణ్‌కుమార్

నర్సీపట్నం: రామారావుపేటలోని జిల్లా పరిషత్ హైస్కూల్ (తురకబడి) అభివృద్ధికి సంకల్పించారు వ్యాపారి శ్రావణ్‌కుమార్. ఈ పాఠశాలలో సుమారు 400 మంది విద్యార్థినీ విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. వీరందరికీ భోజనం తయారు చేసేందుకు వంటషెడ్డు లేకపోవడంతో మధ్యాహ్న భోజన నిర్వాహకులు పాఠశాల ఆవరణలో చెట్ల కింద వండాల్సి వచ్చేది. ఎండకు ఎండుతూ, వర్షానికి తడుస్తూ ఇబ్బంది పడేవారు. వంటషెడ్డు లేక భోజనం తయారీకి పడుతున్న ఇబ్బందులను హెచ్‌ఎం కె.వి.రమణ, ఉపాధ్యాయులు ఐ.శ్రీనివాస్, డి.నూకరాజు శ్రావణ్‌కుమార్ దృష్టికి తీసుకువెళ్లడంతో.. పాఠశాలకు తనవంతు సాయం చేసేందుకు ముందుకు వచ్చారు. కోవిడ్ సమయంలో అకాల మరణం చెందిన తండ్రి సుత్తాపల్లి నర్సింహమూర్తి పేరు మీద రూ.లక్షా 50 వేలతో వంట షెడ్డును నిర్మించి ఇచ్చారు. పాఠశాలకు వంట షెడ్డు సమకూరడంతో మధ్యాహ్న భోజన నిర్వాహకులకు అవస్థలు తప్పాయి. తండ్రి పేరిట నిధులు అందించిన శ్రావణ్‌కుమార్‌ను పాఠశాల నిర్వాహకులు అభినందించారు. భవిష్యత్తులోనూ పాఠశాల అభివృద్ధికి అవసరమైన సహకారాన్ని అందిస్తానని ఆయన తెలియజేశారు.

హరిత గిరి.. మేఘ ఝరి



మన్యంలోని ప్రకృతి అందాలకు దీటుగా మైదాన గిరిజన ప్రాంతాల్లోనూ అద్భుత దృశ్యాలు ఆవిష్కృతమవుతున్నాయి. పర్యావరణ ప్రేమికుల మదిని దోచి అబ్బురపరుస్తున్నాయి. గిరిజన గ్రామమైన చింతలపూడిని ఆనుకొని ఉన్న గిరుల్లో అలాంటి దృశ్యమే కనిపించింది. ఆకు పచ్చని పర్వత శ్రేణిపై శ్వేత వర్ణ మేఘమాలిక కనువిందు చేస్తూ దర్శనమిచ్చింది. పర్యాటకుల మనసును కట్టిపడేసింది. - దేవరాపల్లి

తాండవకు 'జన' కళ



తాండవ ప్రాజెక్టుపై సందర్శకుల కోలాహలం

నాతవరం: తాండవ రిజర్వాయరు సరుగుడు జలపాతం వద్ద ఆదివారం సందర్శకులతో సందడి నెలకొంది. సెలవు దినం కావడంతో అనకాపల్లి, కాకినాడ జిల్లాల నుంచి అధిక సంఖ్యలో సందర్శకులు ప్రత్యేక వాహనాలపై వచ్చారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆటపాటలతో సందడి చేశారు. సరుగుడు జలపాతం వద్ద ఎత్తైన రెండు కొండల నుంచి ప్రవహించే నీటిలో జలకాలు ఆడేందుకు సందర్శకులు పోటీ పడ్డారు. కనుచూపు మేర నిండుకుండలా కనిపిస్తున్న తాండవ ప్రాజెక్టు అందాలను వీక్షించేందుకు ఉత్సాహం చూపారు. ప్రాజెక్టులో నీటి మట్టం ప్రమాదకర స్థాయిలో ఉండటంతో సందర్శకులు తాండవలోకి దిగకుండా, అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు,